తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

(టీ మీడియా అనుబంధం)

20 అక్టోబర్ 2026 | మంగళవారం

1 థియేటర్లలో పూనకాలు తెప్పించిన జానపద గీతం!

'యేషనాగుల కట్టమీద' ఫుల్ వీడియో సాంగ్ విడుదల



నేచురల్ స్టార్ నాని, కీర్తి సురేష్ నటించిన ది ప్యారడైజ్ సినిమాలోని 'యేషనాగుల కట్టమీద' పాట ప్రేక్షకులను విశేషంగా అకట్టుకుంది. తెలంగాణ జానపద సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ పాట థియేటర్లలో అభిమానులతో విజల్స్ వేయించింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం, కాసర్ల శ్యామ్ సాహిత్యం, జంగి రెడ్డి, ప్రభ గానం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాని, కీర్తి సురేష్ మాస్ స్టెప్పులు సోషల్ మీడియాలోనూ సందడి చేశాయి. పలువురు సినీ ప్రముఖులు ఈ పాటకు రిల్స్ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా పాట పూర్తి వీడియోను యూట్యూబ్‌లో విడుదల చేశారు.

2 టెస్టు క్రికెట్‌లో 100 ఏళ్ల అరుదైన రికార్డు!

ఒకే మ్యాచ్‌లో 30 ఏళ్లు దాటిన 19 మంది ఆటగాళ్లు



దక్షిణాఫ్రికా–ఆస్ట్రేలియా రెండో టెస్టు మ్యాచ్‌లో సీనియర్ ఆటగాళ్లతో కూడిన జట్ల ప్రదర్శన చర్చనీయాంశంగా మారింది. ఇరు జట్లలోని 22 మంది ఆటగాళ్లలో 19 మంది 30 ఏళ్లు దాటినవారే కావడం విశేషం. 1926లో ఇంగ్లండ్–ఆస్ట్రేలియా మధ్య జరిగిన మాంచెస్టర్ టెస్టులోనూ ఇదే సంఖ్యలో సీనియర్ ఆటగాళ్లు బరిలోకి దిగినట్లు కథనం వెల్లింది. దాదాపు శతాబ్దం తర్వాత ఇలాంటి ఘట్టం మళ్లీ తెరపైకి వచ్చింది. టీ20 క్రికెట్‌లో యువ ఆటగాళ్ల దూకుడు పెరుగుతున్నప్పటికీ, టెస్టు క్రికెట్‌లో అనుభవం, సహనం, వ్యూహాత్మక ఆటకు ఇప్పటికీ ప్రత్యేక స్థానం ఉందని ఈ గణాంకాలు గుర్తు చేసస్తున్నాయి.

3 పారా ఆసియా క్రీడల్లో భారత్‌కు పసిడి బోణీ!

మోనా అగర్వాల్‌కు స్వర్ణం.. అవని లేఖరాకు రజతం



పారా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాల వేటను ప్రారంభించినట్లు కథనం వెల్లింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ SH1 విభాగంలో మోనా అగర్వాల్ 250.0 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని సాధించగా, అవని లేఖరా 249.6 పాయింట్లతో రజతాన్ని క్రైవపం చేసుకుంది. కేవలం 0.4 పాయింట్ల తేడాతో ఇద్దరి మధ్య ఉత్కంఠభరిత పోటీ సాగింది. బ్యాడ్మింటన్‌లో నితీశ్ కుమార్–తులసిమతి మురుగేశన్ జోడీ సెమీఫైనల్‌కు చేరగా, జూడోలో కోకిల ఫైనల్‌కు అర్హత సాధించింది. భారత క్రీడాకారుల ప్రదర్శన అభిమానుల్లో పతకాలపై అశలు పెంచింది.